క్లుప్తంగా

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందజేత

గార: శ్రీకాకుళం రూరల్ మండలంలోని నైర గ్రామంలో సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. స్థానిక సర్పంచ్ అరవల రామప్రతాప్ తండ్రి అప్పలస్వామినాయుడు జ్ఞాపకార్థం వీటిని అందజేశారు. కార్యక్రమంలో కర్రి కృష్ణమోహన్, బి.ఇంద్రజ, రవికాంత్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ పేట్రన్‌గా ఇప్పిలి హరి



చెక్కు అందజేస్తున్న హరి

శ్రీకాకుళం కల్చరల్: ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ శ్రీకాకుళం శాఖలో పేట్రన్‌గా ఇప్పిలి హరనాథరావు (వీనస్ హరి) సోమవారం చేరారు. రెడ్‌క్రాస్ సొసైటీకి రూ.25 వేలు చెక్కు రూపంలో చెల్లించి పేట్రాన్‌గా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావుకు చెక్కును అందించారు. రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితుడునై చేరానని హరి తెలిపారు. జగన్మోహనరావు మాట్లాడుతూ.. ఆసక్తి ఉన్నవారు రెడ్‌క్రాస్‌లో పెట్రాన్, వైస్ పేట్రాన్, లైఫ్ మెంబర్లు, లైఫ్ అసోసియేషన్, సంస్థాగత సభ్యులుగా చెరవచ్చునన్నారు. రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు కల్యాన్ చక్రవర్తి, పి.సూర్యప్రకాష్ ఉన్నారు.

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం



ఈవోకు చెక్కు అందజేస్తున్న దాత రాజ్యలక్ష్మి

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో అమలౌతున్న నిత్యాన్నదాన పథకానికి స్థానిక అరసవల్లి వాస్తవ్యులు పల్లి రాజ్యలక్ష్మి రూ.1,01,116 విరాళంగా ప్రకటించారు. ఈమేరకు ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలకు సంబంధిత చెక్కును సోమవారం అందజేశారు. రథసప్తమి వంటి పర్వదినాల్లో ఇలాంటి దాతలకు విశిష్ట దర్శనాలకు ప్రత్యేక పాసులను జారీ చేస్తామని ఈవో ప్రకటించారు. కార్యక్రమంలో దాత అన్నయ్య మొయ్యల రాజేశ్వరరావు తదితరులున్నారు.

క్రీడాకారులకు అభినందన

ఎచ్చెర్ల క్యాంపస్: జిల్లా స్థాయి స్పోర్ట్సు ఫైనల్ మీట్‌లో కేశవరావుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు చాంపియన్‌షిప్‌గా నిలిచారు. సాఫ్ట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్ పోరులో ప్రథమ స్థానం సాధించారు. పాఠశాలలో సోమవారం సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో హెచ్‌ఎం జి.కృష్ణకుమారి, సర్పంచ్ పైడి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు సూర జగదీశ్, పీఎంసీ చైర్మన్ జి.గున్నంనాయుడు, పీడీ మొజ్జాడ వెంకటరమణ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో సత్తాచాటాలని పిలుపునిచ్చారు.

కలెక్టర్‌ని కలిసిన కార్పొరేషన్ల చైర్మన్లు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను తూర్పుకాపు, కళింగవైశ్య కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని, బీసీ కులాల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

'సచివాలయ భవనాలు స్కూల్ ఆవరణలో నిర్మించలేదు'

లావేరు: పెదరావుపల్లి గ్రామంలో సచివాలయానికి మంజూరైన భవనాలను ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్మించలేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. అయితే పాఠశాల హెచ్‌ఎం ఎస్.స్వర్ణకుమారి ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పెద్ది చిరంజీవి తదితరులు అన్నారు. ఈ మేరకు తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. పెద్ది చిరంజీవి అనే వ్యక్తి తన జిరాయితీ స్థలాన్ని ఉచితంగా సచివాలయం భవనాల నిర్మాణానికి ఇచ్చారన్నారు. అయితే గ్రామానికి చెందిన కొందరి ప్రోద్బలంతో హెచ్‌ఎం స్వర్ణకుమారి పాఠశాల ఆవరణలో భవనాలు నిర్మించారని డీఈవో కార్యాలయానికి తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. దీంతో సచివాలయానికి నిర్మించిన నూతన భవనాలు పాఠశాలకు అప్పగించమని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై తాము తహసీల్దార్‌ను కలిసి విషయాన్ని చెప్పగా సర్వేయర్లతో సర్వే చేయించగా సచివాలయ భవనాలు నిర్మించిన స్థలం పెద్ది చిరంజీవికి చెందిన జిరాయితీ స్థలంగా తేలిందన్నారు.

నేత్రపర్వంగా ఉత్తరద్వార దర్శనం



శ్రీకాకుళం కల్చరల్: వజ్రకవచ ధారణలో వేంకటేశ్వరస్వామి



నారాయణ తిరుమలలో ఉత్తర ద్వారం వద్ద భక్తజనం



ఎచ్చెర్ల: అల్లినగరం సత్యనారాయణ ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: బలగలో వెంకన్న ఉత్సవ మూర్తిని ఊరేగిస్తున్న భక్తులు



జి.సిగడాం: రంగనాథ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



అరసవల్లి: తిరువీధిగా ఆదిత్యుని ఉత్సవమూర్తులు

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని వైష్ణవ ఆలయాలు సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులతో కళకళలాడాయి. స్వామివార్ల దర్శనానికి భక్తులు పోటెత్తారు. నేత్ర పర్వంగా జరిగిన ఉత్తరద్వార దర్శనాల్లో పాల్గొని తరించిపోయారు. ఈ సందర్భంగా స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవమూర్తులను ఊరేగించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా దేవదాయశాఖ అధికారులు, కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అరసవల్లి సూర్యనారాయణస్వామి, శ్రీకూర్మంలోని కూర్మనాథుడు, పీఎన్ కాలనీ నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.



క్యూలైన్లలో భక్తులు



గార:తిరువీధిలో లంకపేట చిన్నారుల కోలాటం



నారాయణ తిరుమలలో భక్తులకు ఆశీర్వాదం



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో సీతారాముల తిరువీధి



శ్రీకాకుళం: డీసీసీ కాలనీలో ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి



గార:శ్రీకూర్మంలో స్వామివారు ఊరేగింపు



మొండేటి వీధిలో పాల్గొన్న భక్తులు



ఎచ్చెర్ల క్యాంపస్: తమ్మినాయుడుపేటలో లలితా త్రిపుర సుందరికి అభిషేకం కోసం ఘటాలతో వెళ్తున్న మహిళలు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం చేరువ

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- రావివలస, బొడ్డపాడు గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'



రావివలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న అయనకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. రావివలస, బొడ్డపాడు గ్రామాల్లో సోమవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేకూరిన లబ్ధిని తెలియజేయడంతోపాటు సంక్షేమ పథకాలను వివరించారు. పింఛన్, అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ, ఇళ్ల పట్టాలు, సున్నా వడ్డీ రుణాల గురించి తెలియజేసి.. ఇవన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలక్రిష్ణ, లావేరు, రణస్థలం మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దన్నాన రాజినాయుడు, మహంతి పెదరామినాయుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, బూత్ కమిటీ మండల కన్వీనర్ మీసాల శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టరు కింతలి రమేష్‌బాబు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, పైడిభీమవరం మాజీ సర్పంచ్ లంకలపల్లి ప్రసాద్, రావివలస, బొడ్డపాడు గ్రామాల నాయకులు దేశెట్టి సంతోష్‌కుమార్, దారపురెడ్డి మోహన్, పసుపురెడ్డి అపారావు, ఇన్‌చార్జి ఎంపీడీవో వి.విశ్వేశ్వరరావు, ఏవో మహేష్‌నాయుడు, పీఆర్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఎల్.అప్పన్న, కె.అప్పలనాయుడు, బి.శివకుమార్, ఎంఈవో ఎల్.ఈశ్వరరావు, వర్కు ఇన్‌స్పెక్టరు ఎం.కన్నంనాయుడు, ఏపీఎం ఎం.మాధవీలత, ఏపీవో ఆర్.సత్యవతి పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే బాధ్యత



పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజావసరాలు తీర్చడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని.. అందుకు ప్రజాభాగస్వామ్యం తోడైతే బాధ్యత పెరుగుతోందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక పీఎన్‌కాలనీలో మున్సిపాలిటీ నుంచి రూ. 30 లక్షలు, స్థానికులు రూ. 25 లక్షల నిధులతో నిర్మించిన పార్కును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాభాగస్వామ్యంతో నిర్మించిన పార్కును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాకుళం ప్రజానికమంతా స్వేచ్ఛగా, ఆనందంగా జీవించేందుకు తనవంతు ప్రయత్నం ఎప్పుడూ చేస్తూనే ఉంటానన్నారు. నగరమైనా..గ్రామీణ ప్రాంతమైనా సాయంత్రం సమయాన సేదతీరేందుకు, పిల్లలకు, పెద్దలకు మానసిక ఉల్లాత్సాహం పొందేందుకు స్థలం లేకుండా పోతోందన్నారు. ఇటువంటి సమస్యలు అధిగమించేందుకు కాలనీవాసులంతా పార్కు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ వైద్యాన్ని అందరూ విని యోగించుకోవాలనే ఉద్దేశంతో రిమ్స్‌లో900 బెడ్లు, అన్నిరకాల చికిత్సలకు స్పెషలైజేషన్ వైద్యులు, సిబ్బంది స్టాఫ్‌నర్సులు తగినంతమందిని ఏర్పాటు చేశామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రిమ్స్‌ని గాలికొదిలేయడంతో రిఫరల్ హాస్పటల్‌గా ఉండేదని.. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. నగరంలో మరో పెద్ద మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం జరుగుతోందన్నారు. పరిపాలన వికేంద్రీకరణ గతంలో మాటలకే పరిమితమయ్యేదని.. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి చేతల్లో చేసి చూపిస్తున్నారన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణమే అభివృద్ధి కాదని.. జీవనప్రమాణాలు పెరిగేందుకు ప్రభుత్వం అందిచే సంక్షేమ పథకాలు అభివృద్ధిలో భాగమేనన్నారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, తూర్పుకాపు, కళింగవైశ్య కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, పీఎన్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పైడి రాజారావు, పైడి వేణుగోపాలరావు, పప్పల జగన్నాథం, ఈఈ పొగిరి సుగుణాకరరావు, ఎస్.కె.నాయుడు, డాక్టర్ దానేటి శ్రీధర్, చల్ల శ్రీనివాసరావు, అంధవరపు సంతోష్, అంధవరపు ప్రసాద్, సూర శ్రీను, గుంట జ్యోతి, పి.జగన్మోహనరావు పాల్గొన్నారు.

వైభవంగా ఆదిత్యుని కల్యాణం



కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకుడు రంజిత్‌శర్మ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సోమవారం ఉదయం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పుష్య శుద్ధ ఏకాదశి సందర్భంగా కల్యాణ సేవ వైభవంగా నిర్వహించారు. ఉషా పద్మిని ఛాయా దేవేరులతో శ్రీవారి ఉత్సవ విగ్రహాలను కల్యాణ మూర్తులుగా అలంకరించి అనివెట్టి మండపంలో వెండి సింహ వాహనంలో వేంచేసింపజేశారు. ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణాన్ని స్మార్త ఆగమ శాస్త్ర ప్రకారం అర్చకులు ఇప్పిలి రంజిత్ శర్మ ప్రక్రియను వేదమంత్రోచ్చారణలు, మంగళధ్వనుల మధ్య జరిపించారు. అనంతరం సేవ కోసం రూ.500 చెల్లించిన భక్తుల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. దాతలకు స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్ పాల్గొన్నారు.

పెంటలో ఉచిత వైద్య శిబిరం

జి.సిగడాం: పెంట గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. జి.సిగడాం వైద్యాధికారిణి పొన్నాడ హరితాశ్రీ పరీక్షలు చేసి మందులు అందజేశారు. సర్పంచ్ పున్నాన సోనియా పాల్గొన్నారు.

రక్తదానం

శ్రీకాకుళం అర్బన్: ప్రముఖ విద్యావేత్త స్వర్గీయ బరాటం గోవిందరావు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు.

సంక్షిప్తంగా...

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

రణస్థలం: మండలంలో ఖాళీగా ఉన్న నాలుగు వలంటీర్ల పోస్టులకు ఎంపీడీవో వి.ధనుంజరావు సోమవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. రణస్థలం, నారువ, కొవ్వాడ, కొండములగాం గ్రామ సచివాలయ పరిధిలో నాలుగు ఖాళీలు ఉండగా ఎనిమిది మంది దరఖాస్తు చేసుకున్నారు.

పింఛన్ల పంపిణీ



పెంట గ్రామంలో పింఛన్లు అందజేస్తున్న దశ్యం

జి.సిగడాం: వాండ్రంగి, పెంట గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ ప్రక్రియ సోమవారం జరిగింది. వాండ్రంగిలో మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు బూరాడ వెంకటరమణ, సర్పంచ్ సాకేటి నాగరాజు, పెంట గ్రామంలో సర్పంచ్ పున్నాన సోనియా లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మక్క శ్రీలత, బూరాడ శ్రీదేవి, నాయుకులు పున్నాన అక్కలనాయుడు, మక్క శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

భక్తులకు ప్రసాదం వితరణ

గార: ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీకూర్మనాథాలయంలో బరాటం రామశేషు అభిమానులు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. సోమవారం వేకువజాము నుంచే స్థానిక వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యుడు అందవరపు బాలకృష్ణమూర్తి, పల్ల రాధాకృష్ణ, సుంకరి రాము, కిల్లాన గంగరాజు తదితరులు భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. అలాగే స్థానిక సర్పంచ్ అనిత కుటుంబ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. ఉప ఆలయమైన పాతాళ సిద్ధేశ్వర ఆలయంలో పెంట శ్రీనివాస్ శర్మ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

పార్కు అభివృద్ధికి రూ.50 వేల వితరణ



మంత్రి ధర్మానకు చెక్కు అందిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పీఎన్ కాలనీలోని పార్కు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు న్యూసెంట్రల్ స్కూల్ వ్యవస్థాపకులు పి.జగన్మోహనరావు, డైరెక్టర్ శ్రీకాంత్‌లు రూ.50 వేలు సాయం ప్రకటించారు. దీనికి సంబంధించిన చెక్కును రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు ఉన్నారు.

వైభవంగా చండీ యాగం

గార: శ్రీకూర్మం పుణ్యక్షేత్రం ఆధ్వర్యంలో కోరాడ వీధిలో లోక కల్యాణార్థం మహా మృత్యుంజయ సహిత నవచండీ యాగంవె వైభవంగా కొనసాగుతోంది. శుక్రవారం ప్రారంభమైన యాగం బుధవారం పూర్ణాహుతితో ముగుస్తుంది. ఇప్పిలి శ్రీనుబాబు శర్మ, చినబాబు శర్మ, బాలకృష్ణశర్మలు ఆధ్వర్యంలో సోమవారం పలు ప్రత్యేక పూజలు చేశారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



జి.సిగడాం: ట్యాబ్‌లతో విద్యార్థినులు, నాయకులు

జి.సిగడాం: ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీపీ మీసాల సత్యవతి అన్నారు. స్థానిక కేజీబీవీలో ఎనిమిదో తరగతి విద్యార్థినులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, ప్రిన్సిపాల్ ఉషారత్నకుమారి, గ్రామ సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దాడ గౌరీ, పిన్నింటి రామినాయుడు, అలపాన శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ విద్యకు పెద్దపీట

గార: విద్యకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. అంపోలు ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ గొండు జయరామ్ అధ్యక్షతన ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తితో కలిసి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంగ్లిష్ పై పట్టుసాధించడం ద్వారా ఉన్నత అవకాశాలు పొందవచ్చున్నారు. బైజూస్ సహకారంతో అందజేస్తున్న నాణ్యమైన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, గార సర్పంచ్ మార్పు పృధ్వీరాజ్, ప్రధానోపాధ్యాయుడు ధనుంజయరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవం

రణస్థలం: ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. పాతర్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సాంకేతికపరమైన నైపుణ్యం సాధించేందుకు ట్యాబ్‌లు మరింత దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్సార్‌సీపీ మండల నాయకులు మైలపల్లి కామరాజు, బడి రాంబాబు, గొర్లె సీతారాం (ముఠామేస్త్రి), అల్లిపల్లి అప్పన్న, దుమ్ము పండువాడు, విద్యాకమిటీ చైర్మన్ జీరు లక్ష్మం, హెచ్‌ఎం వసంత ఉన్నారు.



రణస్థలం: ట్యాబ్‌లతో విద్యార్థులు, నాయకులు



గార: ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో రామ్‌మనోహర్‌నాయుడు తదితరులు